విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 22, నవంబర్ 2024

నాలుగు నెలల వేతనాలు విడుదల చేయండి

విశాలాంధ్ర-అనంతపురం : అనంతపురం ప్రభుత్వ సర్వజన హాస్పిటల్‌లో, మెడికల్ కళాశాలలో పనిచేసే శానిటేషన్ వర్కర్ల కు పెండింగ్‌లో ఉన్న 4నెలల వేతనాలు తక్షణమే విడుదల చేయాలని హాస్పిటల్ సూపర్డెంట్ కె.ఎస్. ఎస్. వెంకటేశ్వరరావు ,మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావుకి ఏపీ మెడికల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జే.రాజారెడ్డి ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రి, మెడికల్ కళాశాలలో పనిచేస్తున్నటువంటి శానిటేషన్ సిబ్బంది ప్రతిరోజు రోగుల మధ్య తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తూ ఉంటారన్నారు. ఇటువంటి కార్మికులకు జీతాలను పెండింగ్లో పెట్టడం సిగ్గుచేటు అన్నారు. బకాయి వేతనాలు చెల్లించకుంటే ఆందోళన చేయాల్సివస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు జి.చిరంజీవి,వికే కృష్ణుడు, ఏపీ మెడికల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మనోహర్,జిల్లా నాయకులు వెంకటేష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్లు మండల కేంద్రంలో గురువారం తాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో 42వ జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. వీరి ఆందోళనకు సీపీఐ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నా రాయుడు సంఘీభావం తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి చెన్నా రాయుడు మాట్లాడుతూ విడపనకల్లు గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గత అనేక రోజులకు ఈ సమస్య ఉన్నప్పటికీ కూడా నీటి సమస్యను అధికారులు పరిష్కరించడంలో విఫలం చెందారని ఆరోపించారు. గత రెండు నెలలుగా నీటి సరఫరా ఆగిపోవడంతో నీటి కోసం ప్రజలు అనేక కష్టాలకు గురవుతున్నారని ఆరోపించారు. జాతీయ రహదారిపై ఆందోళన నిర్వహించడంతో పెద్ద ఎత్తున వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి విషయం తెలుసుకున్న ఉరవకొండ రూరల్ చిన్న గౌస్ హుటాహుటిన విడపనకల్లు మండల కేంద్రానికి చేరుకొని ప్రజలతో చర్చించారు తాగునీటి సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడుతామని ఆందోళన విరమించాలని కోరారు. నీటి సమస్య పరిష్కారం అయ్యేవరకు ఆందోళన విరమించబోమని మహిళలు పేర్కొన్నారు. ఆందోళనకు మద్దతు తెలుపుతున్న సీపీఐ నాయకులు చెన్నారాయుడును పోలీసుల బలవంతంగా అక్కడ నుంచి తీసుకెళ్లారు. నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని గ్రామ కార్యదర్శి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు.

నార్పలలో విషాద ఘటన

ఐదు నెలల చిన్నారితోపాటు భార్యా భర్తలు ఉరి వేసుకొని ఆత్మహత్య

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రంలోని స్థానిక పాత పోలీస్ స్టేషన్ సమీపంలో సంత బజారులో నివాసముండే రత్నమయ్య కుమారుడు కృష్ణ అనే కిషోర్ (45) భార్య శిరీష (35) ఐదు నెలల చిన్నారి తో సహా ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికులు, పోలీసులు తెలిపిన సమాచారం మేరకు గత ఐదు రోజుల నుండి కృష్ణ కిషోర్ గానీ అతని భార్య శిరీష సోమవారం ఉదయం నుండి బయటికే రాలేదు అని ఇంటి తలుపులు తీయలేదని లోపలి వైపు నుండి గడియ పెట్టుకున్నారని స్థానికులు కొందరు అనుమానంతో పక్క మిద్దె పైనుంచి నిచ్చనవేసి గవాచిలో నుండి చూడగా తీవ్రమైన దుర్వాసన వస్తుంది అని పోలీసులకు తెలుపగా సంఘటనా స్థలానికి ఎస్ఐ సాగర్, ఆర్ ఐ జ్యోతి, ఏఎస్ఐ నాగరాజు విఆర్‌ఓ శివరాం పోలీసులు అక్కడికి చేరుకొని పెద్దమనుషుల సమక్షంలో తలుపులు బద్దలు కొట్టి చూడగా భార్యాభర్తలిద్దరూ మెడపై ఉరి వేసుకున్నారని ఉయ్యాలలో చిన్నారి విగత జీవిగా పడి ఉన్నాడు. స్థానిక గూగూడు రోడ్డులో మెడికల్ స్టోర్ నిర్వహించే కృష్ణ కిషోర్ గత కొద్ది రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో సతమతం అయ్యేవాడని అప్పుల భారం అధికమైందని ఆత్మహత్యకు అదే కారణమై ఉండవచ్చునని స్థానికులు అంటున్నారు. ఆత్మహత్య చేసుకుని నాలుగైదు రోజులు కావడంతో శరీరాలు కుళ్లిపోయే దశకు చేరుకున్నాయి. దీంతో ఒక్కసారిగా సంత బజారు మొత్తం దుర్వాసనతో నిండిపోయింది చిన్నారి మృతదేహాన్ని కిందికి తీసుకొని రావడంతో అభంశుభం తెలియని చిన్నారి మృత దేహం చూసి పలువురు స్థానికులు కంటతడి పెట్టుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు.

ఇంటి నిర్మాణాలకు ఐదు లక్షలు ఇవ్వాలి

విశాలాంధ-ఉరవకొండ: పెరిగిన ధరల దృష్ట్యా పేదల గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.ఐదు లక్షల ఆర్థిక సాయం చేయాలని సీపీఐ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు పేదలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో వారికి రెండు సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 3సెంట్లు ప్రకారం స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.అనంతరం కార్యదర్శి గౌస్ సాహెబ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ అనుబంధ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సుల్తాన్, పార్టీ నాయకులు చిరంజీవి, వన్నూరమ్మ ఇంటి స్థలాల కోసం వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

జాబ్ కార్డులను పరిశీలన చేయించుకోండి

విశాలాంధ్ర-రాప్తాడు: జాతీయ ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డులు పొందిన లబ్ధిదారులు నేడు ఆయా గ్రామాల్లో జరగనున్న గ్రామ సభల్లో స్వయంగా వచ్చి పరిశీలించుకోవాలని ఎంపీడీఓ బుల్లే విజయలక్ష్మీ గురువారం సూచించారు.కొత్త జాబ్ కార్డులు పొందడానికి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.18 ఏళ్ళు పైబడి ఉపాధి పని కోరే వయోజనులు దరఖాస్తు చేసుకుంటే జాబ్ కార్డులో వారి పేర్లను చేరుస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సచివాలయ సిబ్బందిని నియమించండి

విశాలాంధ్ర - శెట్టూరు : మండల వ్యాప్తంగా వివిధ గ్రామ సచివాలయంలో ఖాళీగా ఉన్న గ్రామ సచివాల సిబ్బంది నియమించాలి గురువారం ఆర్డీవో వసంత బాబుకు వినతి పత్రం అందజేశారు. ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు సాకే గురుమూర్తి మాట్లాడుతూ శెట్టూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సచివాలయంలో రెండు నెలలుగా డిజిటల్ అసిస్టెంట్,వెల్ఫే అసిస్టెంట్ ఇంజనీరింగ్ అసిస్టెంట్,సర్వేయర్,విఆర్ఓ ఉద్యోగస్తులు లేక గ్రామీణ ప్రాంత ప్రజలు అనేక సమస్యలతో గ్రామ సచివాలయం చుట్టూ తిరుగుతున్నారని, అదే విధంగా విద్యార్థులకు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ పాటు గ్రామ సచివాలయంలో సర్వీస్ చేయలేక వేరే గ్రామ సచివాలయం వెళ్లవలసిన పరిస్థితి వచ్చిందని గ్రామ సచివాలయం సిబ్బంది లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందికి గురవుతున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి వివిధ గ్రామ సచివాలయంలో ఖాళీగా ఉన్న సిబ్బంది నియమించాలని ఆర్డీవోని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సలహాదారులు పిఎస్ చాంద్ భాష,శెట్టూరు మండల అధ్యక్షులు వెట్టి, తిప్పేస్వామి,మండల ఉపాధ్యక్షులు బసంపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్నులు రికవరీ

విశాలాంధ్ర-గుత్తి : ఆస్తి పన్ను 100%శాతం రికవరీ డ్రైవ్ నిర్వహణలో భాగంగా గుత్తి మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా ఆదేశాల మేరకు ఆర్.ఓ సతీష్ కమలాకర్ పర్యవేక్షణలో ఇంటి పన్ను, నీటి పన్ను వసూలు 2024-25 సంవత్సరంకు సంబంధించి 18వ వార్డు అనంతపురం రోడ్డు వద్ద గల రవితేజ మార్ట్ నుండి రూ.1,26,000 వసూలు చేశారు. సచివాలయ సిబ్బంది, మునిసిపల్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది ద్వారా ప్రాపర్టీ ట్యాక్స్‌లో మెరుగైన వసూలు కొరకు పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు. సచివాలయ సిబ్బంది, నోడల్ ఆఫీసర్లు ద్వారా ప్రత్యేక టీముల ద్వారా ట్యాక్స్ కలెక్షన్ ప్రక్రియ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ షేక్షావలి, 9వ సచివాలయ అడ్మిన్ ఆనందు కుమార్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE
HINDUPUR
O.S. 01/2022

Between:
M.S.Ashok Kumar — Plaintiff
And
K. Malathi and others — Defendants

NOTICE TO DEFENDANT No. 11

To

M.Navya D/o Late.M.S.Siva Kumar, Hindu, aged 28 years, Door No.6-7-62, Sankarappa Veedhi, Dhanalaksmi Road, Hindupur Town. (D-11)
Madam,

Please take summons that the Plaintiff filed a suit against you and other for cancellation of sale deed. You may attend the court on 24-12- 2024 at 10.30 A.M. either in person or through an Advocate. If, you failed to do so, the matter will be decided an ex parte.

By order of the Court

G.R.SIDDAGANGAPPA @ SIDDU
ADVOCATE FOR PLAINTIFF
HINDUPOR

ఎర్ర జెండా గూటికి 100 కుటుంబాలు

కాలనీ సమస్యలపై దృష్టి సారిస్తాం..

సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర - అనంతపురం : అభ్యుదయ కాలనీ సమస్యలపై దృష్టి సారిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పేర్కొన్నారు. నీలం రాజశేఖర్ రెడ్డి భవనం సీపీఐ జిల్లా కార్యాలయం నందు గురువారం సిపిఎం అభ్యుదయ కాలనీ 100 కుటుంబాలు సీపీఐ నగర్ సమితి ఆధ్వర్యంలో కండువా వేసి సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ ఆహ్వానించారు. ఈ సమావేశంలో సీపీఐ నగర సహా కార్యదర్శి రమణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, నగర కార్యదర్శి శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సీపీఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సీపీఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా క్రమశిక్షణతో కృషి చేస్తామన్నారు. పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు. నగరంలో అనేక కమ్యూనిస్టు పార్టీ కాలనీ నిర్మాణంలో కమ్యూనిస్టు పార్టీ నాయకుల కృషి ఎంతో ఉందన్నారు. దౌర్జన్యపరులకు భు దళారులకు, కబ్జాదారులకు సీపీఐ పార్టీ పోరాటాలు ఎప్పుడు ముందుంటుందని రాబోయే కాలంలో అభ్యుదయ కాలనీ సమస్యలు పరిష్కరించే వైపుగా దృష్టి పెడతామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య సహాయ కార్యదర్శులు రమణయ్య అలిపిర,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, ఇస్రఫ్ నగర అధ్యక్షుడు చాంద్ బాషా, నగర కార్యవర్గ సభ్యులు మున్నా, నవ యుగ శాఖకాలనీ రాజు,నాగప్ప అభ్యుదయ కాలనీ శాఖ కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాగభూషణం, పద్మలు పాల్గొన్నారు.

ఎడారి నివారణకు ప్రత్యేక నిధులివ్వండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: రాయదుర్గం నియోజకవర్గంలో శరవేగంగా విస్తరిస్తోన్న ఎడారీకరణను నివారించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఉదయం ఆయన ఏపీ అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఎడారీకరణ నివారణ గురించి మాట్లాడారు. అనంతపురం జిల్లాలో రాయదుర్గం నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమన్నారు. జైసల్మేర్ తర్వాత అత్యల్ప వర్షపాతం నమోదయ్యే ప్రాంతం రాయదుర్గమన్నారు. ఈ నియోజకవర్గంలో 20 వేల ఎకరాల్లో ఇప్పటికే ఏడారి ఛాయలు అలుముకున్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఎడారి దృశ్యాలను గతంలో సినిమాల్లో కూడా షూట్ చేశారని తెలిపారు.ఏడారీకరణ నివారణ కోసం 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇసుక దిబ్బలను తరలించడానికి ఉపాధి హామీ నిధులను వినియోగించి రైతులకు సహకారం అందించారన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు కేంద్రం నుంచి అందే నిధుల్లో రాయదుర్గం నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర - అనంతపురం : విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని, దరఖాస్తు చేసుకున్న రైతులకు ట్రాన్స్ఫార్మర్లు, వైర్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. అనంతపురం రేడియో స్టేషన్‌లో గురువారం ఉదయం 7:45 గంటల నుంచి 8:15 గంటల వరకు ఆకాశవాణి ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని విద్యుత్ సమస్యల అంశంపై విద్యుత్ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి రైతులకు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న రైతు సోదరులకు ట్రాన్స్ఫార్మర్లు, వైర్లు త్వరితగతిన అందించేందుకు జిల్లా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల రైతుల,ప్రజల నుండి 19 ఫోన్ కాల్స్ స్వీకరించి వారి సమస్యలను తెలుసు కుని వాటిని పరిష్కరించే విధంగా చూడాలని, ఏ రైతు విద్యుత్తు సమస్య వలన పంట నష్టం జరగకుండా అధి కారులంతా కలిసికట్టుగా పనిచేయా లని జిల్లా కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, ఏఈ భాను ప్రకాష్, జేఈ ముని రాజా, డైరెక్టర్ ఆకాశవాణి అనంతపురం నాగేశ్వరరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

11 నెలలుగా జీతాల్లేవ్

విశాలాంధ్ర-గుంతకల్లు: మునిసిపల్ పారిశుద్ధ్య క్లాప్ ఆటో డ్రైవర్లుకు 11 నెలల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక కుటుంబాలు ఆర్థిక సమస్యల విలయ తాండవం చేస్తున్నా, రెడ్డి ఏజెన్సీ సంబంధించిన నిర్వాహకులు గుంతకల్ మునిసిపల్ కమిషనర్‌తో ఇప్పించుకోండి అని ఒక్కరిపై ఒకరు చెప్పుకుంటూ మా జీవితాలతో ఆడుకుంటున్నారు ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు ఇవ్వకుంటే మరణమే శరణం అనే పరిస్థితికి వచ్చిందని అనంతపురంలో మునిసిపల్ రీజినల్ డైరెక్టర్‌కు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షుడు రాజేష్, జిల్లా మునిసిపల్ పారిశుద్ధ్య యూనియన్ అధ్యక్షుడు చిరంజీవి,ఏఐటీయూసీ నాయకులు కృషుడు క్లాప్ ఆటో డ్రైవర్లు సాయి,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల పని వేళలు పెంచడం విరమించాలి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: పాఠశాలల పని వేళలు పెంచడం విరమించాలని ఎస్‌టియు జిల్లా అధ్య క్షుడు ఎన్ రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు పేర్కొన్నారు. గురువారం కనేకల్ మండలంలో ఈ రోజు ఎస్‌టియు ఆధ్వర్యంలో సభ్యత్వ స్వీకరణ సమస్యల సేకరణ కార్యక్రమాన్ని పులచెర్ల, కనేకల్ క్రాస్,ఎర్రగుంట, గణిగెర, మాళ్యం, జక్కల ఉడికి పాఠశాలల్లో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వము చేపట్టిన పాఠశాలల పని వేళలు పెంచడం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పిల్లలకు ఇబ్బంది కరమైన విషయం అని దీనిని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో మారుమూల గ్రామాల్లోని బాలికలు ఉన్నత పాఠశాలల్లో చదువుతూ పెంచిన సమయ పాలన వలన ఇంటికి వెళ్ళుటకు సాయంత్రము వేళల్లో చీకటి పడి ఇబ్బందులకు గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయాన్నారు. కావున పాఠశాలల పని వేళలు పెంచడం సమంజసం కాదని,పిల్లలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రయోగాన్ని తక్షణమే ప్రభుత్వము విరమింప చేయాలన్నారు.అలాగే అపార్ ప్రక్రియను ప్రతి గంట గంటకు ప్రోగ్రెస్ ఎలా ఉందని ప్రధానోపాధ్యాయులుని వాకబు చేయడం వలన వారు మానసికంగా చాలా ఇబ్బంది పడుతున్నారని దీని ప్రభావం వలన బోధన కుంటుపడే అవకాశము ఎక్కువగా ఉన్నదని అపార్ కార్యక్రమ బాధ్యతల నుండి ఉన్నత పాఠశాలల ప్రధనోపాధ్యాయులకి,ఉపాధ్యాయులను తొలగించాలన్నారు. దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఆర్థిక బకాయిలు, డి ఎ లు, పి ఎఫ్ లోన్లు, ఫైనల్ పేమెంట్ లు, ఎ పి జి ఎల్ ఐ, లోన్లు, ఫైనల్ పేమెంట్ లు , ఆర్జిత శెలవుల బకాయిలు తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.రామక్రిష్ణ, మండల సీనియర్ నాయకులు పి కిరణ్ ,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ఎన్.హెచ్ 544డి పనులను సకాలంలో పూర్తి చేయాలి

జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

విశాలాంధ్ర-శింగనమల: జిల్లాలో ఎన్.హెచ్ 544డి పనులను సకాలంలో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని తాడిపత్రి మండలంలోని తాడిపత్రి,ఎర్రగుంటపల్లి, పెద్ద పొడమల, తాడిపత్రి గ్రామాల వద్ద, పుట్లూరు మండలం కొండాపురం వద్ద, పెద్దపప్పూరు మండలంలోని ముచ్చుకోట, నార్పల మండలం వెంకటంపల్లి వద్ద, శింగనమల మండలం చక్రాయపేట, పెరవలి గ్రామాల వద్ద, బుక్కరాయసముద్రం మండలంలో కొర్రపాడు, బొడిగానిదొడ్డి రహదారికి భూసేకరణకు వెళుతున్న గ్రామాల పరిధిలో చేపడుతున్న ఎన్.హెచ్ 544డి పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ మాట్లాడుతూ ఎన్.హెచ్ 544డి పనులను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా త్వరగా చేపట్టాలన్నారు. జిల్లాలోని అనంతపురం వద్దనున్న సోముల దొడ్డి,బుక్కరాయసముద్రం,శింగనమల, నార్పల, పెద్దపప్పూరు, పుట్లూరు, తాడిపత్రి మండలాల గుండా ఎన్.హెచ్ 544డి రహదారి నిర్మించడం జరుగుతుండగా, ఆయాచోట్ల ఆగిన పనులు తక్షణమే చేపట్టి వేగవంతంగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారికి భూములు కోల్పోతున్న నిర్వాసితులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. నిర్వాసితులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయడం జరిగింది. భూసేకరణలో మిస్సయిన భూములను విచారించి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత తహసిల్దార్ లను జేసీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు, ఆర్డీఓ కేశవ నాయుడు, ఆయా మండలాల తహసిల్దార్ లు పుణ్యవతి, రజాక్ వలి, తదితరులు పాల్గొన్నారు.

భూములను పరిశీలించిన ఆర్డీఓ

విశాలాంధ్ర-కూడేరు : మండలంలో జోడి లింగాల సంగమేశ్వర స్వామి సమీపంలో నున్న ఏపీఐఐసీ భూములను ఆర్డీఓ కేశవ నాయుడు పరిశీలించారు. గురువారం ప్రభుత్వం కూడేరు పొలంలోని 535 సర్వే నంబర్లో ఏపీఐఐసీకి భూములను కేటాయించింది. ఇటీవల అనంత పురం బళ్లారి ప్రధాన రహదారి నుండి ఏపీఐఐసీ సంస్థకు చెందిన భూముల్లోకి రహదారి అవసరం కావడంతో సంబంధిత రైతులతో అధి కారులు సమావేశమై చర్చించారు. భూముల కోల్పోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇస్తుందని ఏపీఐఐసీ అధికారులు రైతులకు హామీ ఇవ్వడంతో అందుకు ఒప్పుకున్నారు.త్వరలో పరిశ్రమలో వచ్చే అవకాశం ఉండటంతో అధికారులు అందుకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ప్రధాన రహదారు నుండి ఏపీఐఐసీ భూముల్లోకి రహదారి అవసరం కావడంతో భూములు కోల్పోయిన రైతులు పరిహారంతో పాటు ఉద్యోగాలు కూడా కేటాయించాలని అధికారులకు తెలియజేశారు. ఆర్డీవో కేశవ నాయుడుతో పాటు తహసిల్దార్ మహబూబ్ బాషా, డిప్యూటీ తాహసిల్దార్ సూర్యప్రకాష్, తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.

సాగునీటి సంఘాల ఎన్నికలకు శిక్షణ

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: రెవెన్యూ డివిజన్ అధికారుల ఆదేశాల మేరకు నేడు సాగునీటి సంఘాల ఎన్నికలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎన్నికల అధికారులు. పి ఓ, ఏపీవో ఇతర ఎన్నికల సిబ్బంది సమక్షంలో 74 ఉడేగోళం శ్రీ మధ్యాహ్నేశ్వర స్వామి ఆలయం నందు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

హైవే బిడ్జ్ వెడల్పు చేయాలని ధర్నా

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : మండలంలోని బెంగళూర్ బళ్ళారి హైవే బిడ్జి వెడల్పు చేయాలని ఆర్యవైశ్య చైర్మన్ నాగల్లి రాజు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున గురువారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిప్పేస్వామి,వన్నూరు స్వామి,డిష్ దేవా,ఫోటో శీనా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వం కోసం రూ.లక్ష అందజేత

విశాలాంధ్ర - రాప్తాడు : రోజువారీ కూలీలకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే టీడీపీ సభ్యత్వ నమోదు ఆ కుటుంబానికి భరోసా కల్పిస్తుందని మండల ఇంఛార్జి ధర్మవరపు మురళీ అన్నారు. ఈసందర్భంగా 1000మంది రోజువారీ కూలీలకు స్వయంగా సభ్యత్వం చేయించడానికి ప్రసన్నాయపల్లి గ్రామానికి చెందిన పంజగల శ్రీనివాసులు రూ.లక్ష నగదును టీడీపీ మండల ఇంఛార్జి మురళీకి గురువారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ నమోదులో నియోజకవర్గంలో ఇప్పటికే రాప్తాడు మొదటి స్థానంలో ఉందన్నారు. టీడీపీలో రూ.100తో సభ్యత్వం తీసుకుంటే రూ.5లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం, వారి పిల్లల చదువులు, ఉద్యోగాలను ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తుందన్నారు. రూ.లక్ష చెల్లిస్తే శాశ్వత సభ్యత్వం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన మేరకు క్లస్టర్ ఇన్చార్జులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. పార్టీలో ఏవైనా పదవులు కావాలన్నా.. లేదా ఇతర అంశాల్లో ప్రాధాన్యత ఉండాలన్నా.. సభ్యత్వ నమోదు తప్పనిసరి అన్నారు.

హైవే పనులు పరిశీలన

విశాలాంధ్ర - పుట్లూరు: అనంతపురము జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ, అనంతపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవ నాయుడు పుట్లూరు మండలం అరకటవేముల గ్రామ పొలాల్లో వెలుతున్న నేషనల్ హైవే 544డి కొరకు ఇంకా కొన్ని నిర్మాణాలకు నష్ట పరిహారం మంజూరు కొరకు విచారణ చేపట్టారు. అందులో కొన్ని ప్రభుత్వ భూములలో రైతుల పొలాలకు వేసుకొన్న నీటి పైప్ లైన్లు, దేవాలయాలను పరిశీలించారు. రైతులతో కలిసి విచారణ చేపట్టారు. విచారణకు పుట్లూరు తహశీల్దార్ శేషా రెడ్డి కొండాపురం రైతులు మండల సర్వేయర్,గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పలు దుకాణాలలో అకస్మిక తనిఖి

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్‌లో వివిధ షాపులో నందు తూనికల ఆకస్మిక తనిఖీలను నిర్వహిం చారు. దుకాణాలు కూరగాయల షాపులు నందు పర్టిలైజర్స్ నందు మాంసం దుకాణాలందు, కిరాణా షాపులను, కొన్నిచోట్ల మెట్రోలజీ ఇన్స్పెక్టర్, వై ,జి ,విజయశంకర్ తమ సిబ్బందితో పాటు కలిసి అన్ని దుకాణాల నందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొన్నిచోట్ల సీలూలేని వేయింగ్ మిషన్లు పరిశీలించి చూశారు. ఆ వేయింగ్ మిషన్ సరిగా లేనందు వల్ల షాపు వారికి ఇలా వినియోగించే ప్రజలు మోసం చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఫర్టిలైజర్ షాపు నందు వెయింగ్ తూనికలు చెక్ చేశారు, అలాగే ఎలక్ట్రికల్ వేయింగ్ మిషన్లను పరిశీలించారు, అనేక చోట్ల వ్యాపారాలు వినియోగిస్తున్న తూకాలు వేసి ప్రజలకు సరుకులు ఇస్తున్నారని తెలిపారు, అనంతరం పలు దుకాణాలు తూనీకలను పరిశీలించి ఆ దుకాణాల వారికి జరిమానాలు విధించారు, ఇకముందు ఇలా కొనసాగితే తూకాల్లో తేడాలను పాల్పడితే ప్రజలను మోసం చేసిన తగిన చర్యలు తప్పవని అధికారి వై.జీ, విజయశంకర్ తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పుట్టపర్తికి రాక

గవర్నర్ పర్యటను విజయవంతం చేయండి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఈనెల22, 23న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పుట్టపర్తికి వస్తున్నారని గవర్నర్ పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం శ్రీ సత్య సాయి బాబా 99వ జన్మదిన వేడుకల్లో గవర్నర్ హాజరవుతున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వి.రత్న ముందస్తు గవర్నర్ పర్యటన సందర్భంగా పాల్గొన్న ప్రదేశాలను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ సత్య సాయి ట్రస్ట్ సభ్యులు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.సాయి శ్రీనివాస అతిథి గృహమునందు పరిశీలించారు, సూచిక బోర్డులు ప్రదర్శించాలని ఆర్డీఓను ఆదేశించారు.ముఖ్యంగా ప్రోటోకాల్, పోలీసు బందోబస్తు ఏర్పాటు,సాయి శ్రీనివాస్ అతిథి గృహమునందు,కుల్వంత్ హాలు,కాన్వాయ్ నిర్వహణ ట్రాఫిక్ సడలింపు,పారిశుద్ధ్యపు పనులు,బ్యారి గేడ్స్ ఏర్పాటు చర్యలు తదితర వాటిపై సంబంధిత శాఖ అధికారులు దృష్టిని సారించాలన్నారు.గవర్నర్ స్వాగతం పలికే సమయం నుండి వీడ్కోలు వరకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అవసరమైన మేరకు చర్యలు తీసుకొని పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి విజయ్ కుమార్, ఇంటెలిజెన్స్, పుట్టపర్తి తాహసిల్దార్ అనుపమ, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల పట్టాలపై ఇంత నిర్లక్ష్యమా..

గత తహశీల్దార్ నిర్వాకంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం.. రెవిన్యూ సదస్సులో సీపీఐ నాయకుల ఆగ్రహం..

విశాలాంధ్ర-లేపాక్షి : నిరంతరం ఏదో ఒక చోటుకు వెళ్లే కూలి నాలి బతుకులతో జీవనం సాగిస్తున్న పేదలపై కనీసం కనికరం చూపండి అని రెవెన్యూ అధికారుల తీరుపై సీపీఐ మండల కార్యదర్శి శివప్ప వ్యక్తం చేశారు. గురువారం ఉదయం లేపాక్షి సచివాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో సీపీఐ ఆధ్వర్యంలో పేదల ఇంటి పట్టాల మంజూరుకు వినతిని అందజేశారు. అనంతరం కాలనీవాసులు కూడా విడివిడిగా అర్జీలను అందజేశారు. అనంతరం శివప్ప అధికారులతో మాట్లాడుతూ లేపాక్షి పొలం సర్వే నంబర్ 455-2లో 1.15 విస్తీర్ణంలో ఇల్లు లేని నిరుపేదలతో 2013లో గుడిసెలు వేసుకొని జీవనం సాగించిన కాలనీ ఈ రోజున అందరూ పక్కా ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ భూమి గతంలో అన్యాయకాంతమై ప్రభుత్వ భూమిగా ఉన్నప్పుడు కాలనీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో అక్రమ ఆక్రమణదారుడు అక్రమ రిజిస్ట్రేషన్ పత్రాలతో హర్యానాకు చెందిన వ్యక్తి స్థలాక్రమునకు వెళితే కోర్టుకెళ్లడం జరిగిందన్నారు. హైకోర్టు కూడా పేదల విన్నపానికి న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. హైకోర్టులో వ్యాజ్యం జరుగుతున్నప్పటికీ 2022లో గత తహశీల్దార్ అక్రమదారునికి కొమ్ముగాసి ఆ భూమికి వన్ బి అడంగల్ పాస్ బుక్కులు అందజేశారు. ఇంతవరకు ఆ స్థలం విషయం పేదల పట్టాల విషయం పట్టించుకో లేదని చెప్పుకొచ్చారు.ఇప్పటికైనా పేదలకు పట్టాలు మంజూరు చేసి న్యాయం చేస్తారో లేక భవిష్య త్తులో మరింత బలోపేతమైన ఉద్యమాల ద్వారానైనా పేదలకు మేమే న్యాయం చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి సహాయ కార్యదర్శి గౌతం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అడిషినల్ జిల్లా కోర్టు ఏర్పాటు చెయ్యాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కదిరి: కదిరిలో అడిషినల్ జిల్లా కోర్టు ఏర్పాటు చెయ్యాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. అసెంబ్లీ జీరో అవర్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాలూకా పరిధిలో 6మండలాలు, పుట్టపర్తి తాలూకాలో 4మండలాల ప్రజలు కేసు పరిస్కారం కోసం చాలా మంది లాయర్లు ఒక చోట నుండి మరో చోటికి 50 కిలోమీటర్లు ప్రయాణం చెయ్యాల్సిన పరిస్థితి ఉందన్నారు.ప్రజల జీవితాల్లో మార్పు తీసుకరావడానికి తీర్మానం చేసి కదిరిలో అడిషినల్ జిల్లా కోర్టు ఏర్పాటు చెయ్యాలని కోరారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని వినాయక్ నగర్ లో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఉపాధ్యాయుని కుమారుడు నవీన్(33) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలియజేసిన వివరాల మేరకు నవీన్ కొత్తపల్లి క్రాస్ సమీపంలో గల పెట్రోల్ బంక్ దగ్గరగా ఉన్న ఓ కాంప్లెక్స్‌లో ఎలక్ట్రానిక్స్ షాప్ నిర్వహించుకుంటూ ఉండేవాడు గురువారం అదే షాపులో షెటర్ దించివేసి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని విషయం తెలుసుకున్న స్థానికులు సోమందేపల్లి ప్రాథమిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా మెరుగైన చికిత్స కోసం పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వేళ్లడం జరిగిందని అక్కడ వైద్యులు మరించినట్లు పేర్కొనడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పంపించడం జరిగింది. మృతునికి భార్య జయలక్ష్మి, మూడు సంవత్సరాల వయసు కల కుమారుడు, ఒక సంవత్సరం వయసు గల కుమార్తె గలరని నవీన్ మృతితో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. పోలీసుల విచారణలో వివరాలు తెలియాల్సి ఉంది.

కల్వర్టు పనులు ప్రారంభించేదెప్పుడో..?

విశాలాంధ్ర - నంబులపూలకుంట : గతంలో అధికారంలో వున్న వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో కదిరి-రాయచోటి రోడ్డు విస్తరణ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. మండల పరిధిలోని ధనియానిచెరువు గ్రామము మలుపు వద్ద చెరువు సమీపంలో కల్వర్టు నిర్మాణం కొరకు పెద్ద గుంత తీసి,రాకపోకల కొరకు పక్కనే తాత్కాలిక మట్టి రోడ్డు ఏర్పాటు చేశారు.గత రెండు సంవత్సరాల నుండి తమ వాహనాలు ఆ దారి గుండా ప్రయాణం సాగిస్తున్నారు. కానీ ఇప్పటి వరకు కల్వర్టు నిర్మాణం చేపట్టకపోవడంతో ఆ గుంతను అలాగే వదిలేశారు. గుత్తేదారు కల్వర్టు నిర్మించడం విస్మరించటంతో ఇరవై రోజుల కిందట కురిసిన వర్షాలకు ఎగువ కొండల నుండి నీరు వచ్చి ఆ తాత్కాలిక రహదారి కోసుకుపోయి నీటితో నిండి పోయింది. ఈ దారి గుండా ప్రయాణించే ఆటోలు,లారీలు,భారీ వాహనాలు బురదలో కూరుకుపోతున్నాయి.ఈ దారి గుండా ప్రయాణించడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ చొరవ తీసుకుని కల్వర్టు మరమ్మతు పనులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని వాహనదారులు,మండల ప్రజలు కోరుతున్నారు.

కేబుల్ చోరీలపై ఫిర్యాదు

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కరికెర, దాసరపల్లి కె.ఎన్.పల్లి గ్రామాలలో గ్రామపంచాయతీకి సంబంధించిన త్రాగునీటి స్టార్టర్ మోటర్ కు ఏర్పాటుచేసిన అలాగే రైతులకు సంబంధించినవి బోరుబావుల కేబుల్ చోరీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ గౌరమ్మ తనయుడు శివన్న, గ్రామపంచాయతీ కార్యదర్శి ఖలందర్ భాష, గుడిబండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఏఎస్ఐ చంద్రశేఖర్ ఫిర్యాదును స్వీకరించి త్వరలోనే నిందితులను గుర్తించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర - రామగిరి : పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించా లని జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప సూచించారు. రామగిరి మండలం కుంటి మద్ది జడ్పీ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల అపార్ స్టేటస్, ఉపాధ్యాయుల ఫేషియల్ అటెండెన్స్, సెల్ఫ్ అసెస్మెంట్ రెండు మార్కులను ఆన్లైన్లో నమోదుపై ఆరా తీశారు. పదవ తరగతి విద్యార్థులు,ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. డీఈఓ వెంట రామగిరి మండల విద్యాశాఖ అధికారి టి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్‌లో సత్తా చాటిన హైందవి

విశాలాంధ్ర-బుక్కపట్నం: రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని హైందవి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండవ స్థానంలో నిలిచింది. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని హైందవి ఈ నెల 16, 17,18 వ తేదీలలో గుడివాడలో జరిగిన అండర్ 19 విభాగంలో రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ 82,86 కేజీల కేటగిరిలో ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రెండవ స్థానంలో నిలిచింది. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనజాక్షి, పిడి ఉషారాణి,పాఠశాల సిబ్బంది అభినందించారు.

ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా తిరుమలేష్ ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూని యన్ అధ్యక్షునిగా తిరుమలేష్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ ఎంపిక ఆర్టీసీ డిపో ఆవరణంలో రీజినల్ ఉపాధ్యక్షులు నరసింహులు, జిల్లా అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీరాములు సమక్షంలో నిర్వహించారు. తదుపరి ఏకగ్రీవంగా ఎంపికైన అధ్యక్షుడు తిరుమలేష్ కు రీజినల్ ఉపాధ్యక్షులు నరసింహులు, జిల్లా అధ్యక్షులు నాగార్జున రెడ్డి, డిపో కార్యదర్శి ముస్తఫా, డిపో చైర్మన్ సుమో సీన, సిడిసి మల్లికార్జున,గ్యారేజ్ సహకార దర్శి భాస్కర్ తో పాటు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రామ సభల ద్వారా సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల పరిధిలోని దేమకేతేపల్లి పంచాయతీ గ్రామంలో గురువారం గ్రామాలలో నెలకొన్న సమస్యలను గ్రామసభల ద్వారానే పరిష్కారం చేసుకోవచ్చని ప్రభుత్వం రెవెన్యూ గ్రామసభలను ప్రవేశపెట్టిందని డిప్యూటీ తహసిల్దార్ జగన్నాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రెవిన్యూ గ్రామ సభలలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని, రెవెన్యూ సమస్యలతో పాటు, పలు సమస్యల పరిష్కారానికి గ్రామసభ ఒక వేదిక అని,సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ కోదండపాణి, టిడిపి సీనియర్ నాయకులు, అంజినప్ప,వేణు, శ్రీనివాస్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గాల్లో సమస్యలు పరిష్కరించాలని సీఎంకు వినతి

విశాలాంధ్ర - ధర్మవరం : రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లోని సమస్యలు పరిష్కరించాలని సీఎంతో పాటు పలువురు మంత్రులకు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. గురువారం అసెంబ్లీ ఆవరణలో సీఎం చంద్ర బాబు నాయుడుతో పాటు జలవనరులు,దేవాదాయ, విద్యుత్, పర్యాటక, గనుల శాఖల మంత్రులను కలిశారు. ముఖ్యమంత్రి జాకీ పరిశ్రమ ఏర్పాటు, నడిమివంక రక్షణ గోడనిర్మాణం, పంచాయతీ రాజ్ శాఖ పరిధిలోని గ్రామీణ రహదారుల నిర్మాణంపై విజ్ఞప్తి చేసిన అనంతరం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలిసి రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని నడిమివంక రక్షణ గోడ నిర్మాణానికి, నియోజకవర్గంలో ప్రాజెక్టుల పనుల గురించి వివరించారు. పేరూరు ప్రాజెక్టు కు నీరందించే పనులు అలాగే గేట్ల మరమ్మతులు వంటి వాటిపై విజ్ఞప్తి చేశారు. పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా 53 చెరువులకు నీరందించాలన్నారు. అలాగే హెచ్చెల్సీ ద్వారా పులివెందుల బ్రాంచి కెనాల్‌కు నీరు విడుదల చేయాలని,ఈ కాల్వ నుంచి తాడిమర్రి మండలంలోని చివరి చెరువు వరకు నీరు అందేలా చూడాలన్నారు. ముదిగుబ్బ మండలంలో జిల్లేడుబండ ప్రాజెక్టు పనులు నిలిపివేశారని అన్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలో రైతులకు పూర్తి స్థాయిలో పరిహారం ఇచ్చి రైతులకు ఉపయోగకరంగా ప్రాజెక్టును నిర్మించాలన్నారు. మరోవైపు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కలసి ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాలలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, పరికరాలు కూడా మంజూరు చేయాలని వారు తెలిపారు. స్పందించిన విద్యుత్ శాఖ మంత్రి సీఎండీకి ఆదేశాలను జారీ చేయడం జరిగిందని తెలిపారు.మరోవైపు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిని కలిసి పలు గ్రామాలు తోపాటు ఎస్సీ ఎస్టీ కాలనీలలో దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలోని తిరుమలేశ్వర ఆలయంలో దుర్గాదేవి ఆలయానికి మెట్ల ఏర్పాటు 50 లక్షలతో స్నేక్ బార్ మరుగుదొడ్లను నిర్మించాలని వారు కోరారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను కూడా వారు కలిసి ధర్మవరం నియోజకవర్గాల్లో పర్యాటకరంగా అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. తిరుమల దేవర వెంకటేశ్వర స్వామి ఆలయంలో పర్యాటక సౌకర్యాల అభివృద్ధి ఎన్ హెచ్ 44 అనంతపురం సమీపంలోని మరో టోల్గేట్ వద్ద 25 లక్షలతో స్నేక్ బార్ నిర్మాణం ఆత్మకూరు జాతీయ రహదారి సమీపంలో టూరిజం వే సైడ్ సౌకర్యాలు నసనకోట ముత్యాలమ్మ గుడి దగ్గర పిల్లలు ఆడుకోవడానికి ప్లే ఏరియా టూరిజం రెస్టారెంట్ మరుగుదొడ్లు నిర్మించాలని తెలపడం జరిగిందని తెలిపారు. చెన్నె కొత్తపల్లి మండలం కోన శివాలయం వద్ద పిల్లలు ఆడుకోవడానికి ప్లే ఏరియా టూరిజం రెస్టారెంట్ మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేయాలని తెలపడం జరిగిందన్నారు. పేరు డ్యాం వద్ద బోటింగ్ అభివృద్ధి చేయాలని,తదుపరి భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రను కలిసి రామగిరి బంగారుగనులను మళ్లీ తెరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగిందని తెలిపారు. దీనివలన వందలాదిమందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. సమస్యలన్నింటిపై సంబంధిత మంత్రులు సానుకూలంగా స్పందించడం జరిగిందని పరిటాల శ్రీరామ్, పరిటాల సునీత తెలిపారు. సంబంధిత శాఖల అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకొని పనులు చేపడతామని మంత్రులు హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.

జాతీయ స్థాయి రేజ్లింగ్ కుస్తీ పోటీలో గోరంట్ల బాలుడు ఎంపిక



విశాలాంధ్ర-గోరంట్ల: ఢిల్లీ జరగనున్న జాతీయస్థాయి రేజ్లింగ్ కుస్తీ పోటీకి గోరంట్ల మండలానికి చెందిన బాలుడు ఎంపిక కావడం జరిగింది. చింతమాను పల్లి కి చెందిన ప్రకాశ్,అరుణ దంపతులకు మారుడు వి.రోహిత్ కుమార్ యం జే పి పాఠశాల పెన్నహోబిలం లో 10వ తరగతి చదువుతున్నాడు గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరుస్తూ ఇటీవల చిత్తూరు జిల్లా యాదమరిలో జరిగినటువంటి కుస్తీ రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకం సాధించి జాతీయస్థాయికి ఎంపిక అవడం జరిగింది వరుసగా గత మూడు సంవత్సరాల నుంచి రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు డిసెంబర్ మొదటి వారం లో జరిగేటువంటి న్యూఢిల్లీ ఇంటర్నేషనల్ స్టేడియం క్షేత్ర శాలి లో జాతీయస్థాయి రెజ్లింగ్ కుస్తీ పోటీల్లో చింతమాను పల్లి క్రీడాకారుడైనటువంటి వి రోహిత్ కుమార్ పాల్గొనబోతున్నాడు ఇంతవరకు కుస్తీలో చింతమానవారిపల్లెలో గాని గోరంట్ల మండలంలో గాని ఆడినటువంటి క్రీడాకారులు జాతీయ స్థాయిలో క్రీడాకారులు లేరు అందుకు గ్రామస్తులందరూ రోహిత్ కుమార్‌ను అభినందించారు తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి మండలానికి పేరు ప్రఖ్యాతలు తెస్తానని రోహిత్ కుమార్ చెప్పడం జరిగింది నేను ఈ స్థాయికి రావడానికి కారణం అయినటువంటి మా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.జోనాథన్ ,వ్యాయామ ఉపాధ్యాయులు డి. నరసింహులు, శర్మ వలి తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

విశాలాంధ్ర-పుట్టపర్తి: మండల పరిదిలో అక్రమ మద్యం విక్రయిస్తున్న కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగరాజు తెలిపారు. గురువారం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఉమ్మడి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై దాడులు నిర్వహించారు. మండల పరిధిలోని బొంతలపల్లి క్రాస్ వద్ద తనిఖీలలో చేయగా 30 కర్ణాటక మద్యం బాటిల్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఉమామనోహర్, రాజు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని ముత్తుకూరు కె.కె.పాళ్యం గ్రామాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 7,8,9వ తరగతి విద్యార్థులకు ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో సైకిల్ పంపిణీ చేశారు. ఆర్‌డిటి సంస్థ రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున ఏరియా టీం లీడర్ మీనాక్షి చేతుల మీదుగా 29 సైకిళ్లను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు పోతిరెడ్డి స్కూల్ కమిటీ చైర్మన్ ఈరముద్దప్ప,కోఆప్షన్ నెంబర్ షబ్బీర్,స్థానిక సర్పంచ్ జగదాంబక్రిష్టప్ప, పాఠశాల సిబ్బంది ఆర్ డి టి సిబ్బంది పాల్గొన్నారు. ఈ క్రమంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కో ఆప్షన్ నెంబర్ షబ్బీర్ పదవ తరగతి విద్యార్థుల మెటీరియల్స్ కోసం 6,000 రూపాయలను విరాళంగా అందజేశారు.

27న మండల సర్వసభ సమావేశం

విశాలాంధ్ర-కొత్తచెరువు : ఈనెల 27వ తేదీ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గాయత్రి అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఇన్చార్జ్ ఎంపీడీవో నటరాజు తెలిపారు.ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు పాల్గొనాలన్నారు.

ముదిగుబ్బ ఎస్సైగా ఇషాక్ బాషా

విశాలాంధ్ర-ముదిగుబ్బ : గురువారం ముదిగుబ్బ ఎస్సైగా వి ఆర్ లో ఉన్న ఇషాక్ బాషా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు, చట్ట విరోధక కార్యక్రమాలను చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తి లేదని అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

రెవిన్యూ సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర - అగళి : రెవిన్యూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులో ఎంతగానో ఉపయోగపడుతాయాన్ని సిఎస్‌డిటి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మండల కేంద్రంలోలో గురువారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని చేపట్టారు. సివిల్ సప్లై తాసిల్దార్, భాగ్యలక్ష్మి ఆర్ఐ చంద్రశేఖర్,మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ నాయకులు సౌకత్ ఆలీ పాల్గొని ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలపైన అధికారులకు దరఖాస్తులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్ ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ మీ సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక దేశం నాయకులు జడ్పిటిసి ఉమేష్ ,మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతురాయప్ప, మాజీ సర్పంచ్ శివలింగప్ప, షౌకత్ అలీఖాన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

యువత దేశానికి ఉపయోగపడాలి

విశాలాంధ్ర-రొళ్ల: విద్యార్థులు యువకులు మంచి ఉన్నత చదువులు చదివి దేశ సేవకు తల్లిదండ్రులకు ఉపయోగపడాలని అప్పుడే దేశం గర్వించదగ్గ స్థితికి చేరుతుందని ఆర్.డి.టి ఏ.టి.ఎల్ ఓబులేసు పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్క విద్యార్థి మంచి మార్గాన్ని ఎన్నుకొని ఉత్తమ పౌరులుగా లక్ష్యం వైపు పని చేయాలని వారు కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో రాణించాలంటే సమయాన్ని వృధా చేయకూడదన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చిన్న వయసులోనే మంచి ప్రవర్తన అలవాటు నేర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మహాదేవప్ప,గంగప్ప,వలి ఆర్డిటి సీఈవో హనుమంతరాయప్ప విద్యార్థులు పాల్గొన్నారు..

ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

విశాలాంధ్ర - అమరాపురం : అమరాపురం పరిధిలోని మద్దనకుంట గ్రామంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పై అవగాహన, ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జీవరత్నం, ఎస్ పి ఎం ఎం సి ఓ కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో మరుగుదొడ్లు లేని వారు తప్పనిసరిగా ఇంటిముందు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణ యందు నీటి కుళాయిలను, సంపులను చెత్తాచెదరం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుంట అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ సచివాలయం వద్ద కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్‌ను తప్పనిసరిగా నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు,పంచాయతీ కార్మికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం

విశాలాంధ్ర-కదిరి: మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు సరైన సదుపాయాలు కల్పించడంలో ఆలయ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని రాయల్ పీపుల్స్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్ లక్ష్మణ కుటాల తెలిపారు. పట్టణంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీవారి దర్శనం కోసం నిత్యం కర్ణాటక,తమిళనాడు, తెలంగాణ సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఈ ఆలయానికి విచ్చేస్తూ ఉంటారని తెలిపారు.కరోనా ఆంక్షల ఉన్నప్పుడు కొనసాగిస్తున్న పద్ధతులనే నేటికీ కొనసాగించడంతో భక్తులకు ఆవేదన చెందుతున్నరన్నారు. గోసంరక్షణ పేరుతో భక్తుల వద్ద సేకరిస్తున్న విరాళాలకు తగ్గట్టుగా పట్టణానికి రెండు కిలోమీటర్ల పరిధిలో గోశాలను ఏర్పాటు చేసి గోవులను గోశాలకు తరలించాలని.డిమాండ్ చేశారు. పవిత్రమైన భృగుతీర్థం (కోనేరు) అభివృద్ధి పనులు పూర్తి చెయ్యాలని, భక్తులకు ఇబ్బంది కలగకుండా సరైనా పార్కింగ్ సదుపాయాన్ని కల్పించాలని కోరారు. రాజేంద్ర ప్రసాద్ ,సోమశేఖర్,రాజా రామ్,ప్రశాంత్ రాయల్ ,గణేష్ నాయక్,విహెచ్‌పీ జిల్లా కో ఆర్డినేటర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల వాడకంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - అగళి : మరుగుదొడ్లను సక్రమంగా వాడకపోతే వచ్చే అనర్థాలను వివరిస్తూ గురువారం అవగాహన ర్యాలీ చేపట్టారు. అగళిలో ప్రపంచం మరుగుదొడ్ల దినోత్సవం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. నవంబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 10 తేదీ వరకు మరుగుదొడ్ల వాడకం పై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.అదేవిధంగా మరుగుదొడ్ల వాడకంపై ప్రజలకుఅవగాహన కల్పించారు,ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఇంకను మరుగుదొడ్లు నిర్మించుకోలేనివారు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, రేషన్ కార్డు జిరాక్సును ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించి మరుగుదొడ్ల నిర్మించుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఈ ఓ ఆర్ డి పద్మ, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ వెంకటేష్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఆఫీసులో ఖాతాల కొరకు ప్రత్యేక శిబిరాలు



విశాలాంధ్ర - ధర్మవరం : తపాలా ఆఫీసులో ఖాతాల కొరకు ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నామని ఆర్ఎస్ పోస్ట్మాస్టర్ ఎస్ రహీమున్నీసా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను పొందుటకు ప్రజలకు సహకారం అందించుటలో తపాలా శాఖ ఎల్లవేళలా ముందుంటుందని తెలిపారు. ఇందు నిమిత్తమై తపాలా విచారణ సూపరెంట్ ఆదేశాను ప్రకారం కొత్తపేటలో గల ధర్మవరం ఆర్ఎస్.సబ్ పోస్ట్ ఆఫీస్ నందు ప్రత్యేక శిబిరాలను నేటి నుండి 30వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

డిసెంబర్ 1న సాహిత్యవేత్తలకు పోటీలు



విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని బత్తల పల్లి రోడ్డు పోలా ఫంక్షన్ హాలు నందు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా ఆదేశాను ప్రకారం ఈనెల 1వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు జిల్లా రచయితల సంఘము, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, యువర్ ఫౌండేషన్, ధర్మాంబా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం, సోమల రాజు ఫౌండేషన్-బెంగళూరు, మెహర్ బాబా సెంటర్, వృద్ధుల వైద్యాశ్రమం-ధర్మవరం వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా రచయిత సంఘం సభ్యులు జయసింహ, సత్య నిర్ధారన్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ డిసెంబర్ మూడవ తేదీ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం పురస్కరించుకొని సాహితీవేత్తల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మనో బంధు, గౌతమ బుద్ధ హరిత వికాస వృద్ధుల విడదీ, పర్యాటక కేంద్రం, స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాయలసీమ జిల్లాల నుండి ఆసక్తి గల సాహితీవేత్తలు పాల్గొనవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9494018465కు సంప్రదించాలని తెలిపారు.

భక్తులకు అన్నదాన వితరణ

విశాలాంధ్ర-ధర్మవరం : మాల ధారణ భక్తులకు ఉచితంగా భోజన పంపిణీ చేయడం దైవ సేవతో సమానమని ఎన్ డి ఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శిరిడి సాయిబాబా దేవాలయంలో బిజెపి నాయకుడు డోల రాజారెడ్డి చేపట్టిన ఈ భోజన పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈనెల17 వ తేదీ నుండి 41 రోజులపాటు మాల ధారణ వేసిన భక్తాదులందరికి ఉచిత భోజన పంపిణీ చేయడం పట్ల డోల రాజారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి కార్యక్రమాన్ని ఎంపిక చేసుకొని మానవతను గుర్తిస్తూ, హిందూ ధర్మాలకు చేయూతనిస్తున్నటువంటి డోలా రాజారెడ్డి సేవలు గర్వించదగ్గమని తెలిపారు. ప్రతిరోజు దాదాపు 600 మందికి పైగా మాల ధారణ భక్తాదులకు రుచితో కూడినటువంటి భోజనం పంపిణీ చేయడం నిజంగా సంతోషించే తగ్గ విషయం అని తెలిపారు. ఆ మాల ధారణ భక్తాదులు యొక్క ఆశీస్సులు, దైవ ఆశీస్సులు డోలా రాజారెడ్డికి ఎల్లప్పుడూ ఉంటాయని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్యామ్ రావు, మహేష్, పామిశెట్టి శివశంకర్ తో పాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రైల్వే స్టేషన్‌లో ధర్మవరం వారి సేవలు

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో బాబా 99వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ధర్మవరం పట్టణంలోని గాంధీ నగర్ వారి శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ప్రశాంతి రైల్వే స్టేషన్ పుట్టపర్తి వెళ్లే వెయ్యి మంది భక్తాదులకు మధ్యాహ్నం భోజన ఏర్పాటును నిర్వహించడం జరిగిందని కన్వీనర్ నామప్రసాద్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 21 న, 22న, 23న (మూడు రోజులపాటు) భోజన పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 45 మంది సేవా కార్యకర్తలు పాల్గొనడం జరిగిందని తెలిపారు. అనంతరం భక్తాదులు శ్రీ సత్య సాయి సేవ సమితి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పోస్టల్ ద్వారా ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: పోస్ట్ ఆఫీసుల ద్వారా కూడా ఇకపై ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని పెనుగొండ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ విమల్ కుమార్ తెలిపారు. గురువారం పుట్టపర్తిలోని తపాలా శాఖ కార్యాలయంలో ఖాతాదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తపాలా శాఖలు బ్యాంకులలో మాదిరి 200 రూపాయలకు ఖాతా ప్రారంభించాలన్నారు. దీంతో ఖాతాదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎన్ పీ సి ఐ (నేషనల్ పేయింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా ఖాతాదారులకు అందించడం జరుగుతుందన్నారు. బ్యాంకులో అయితే కనీసం 500 రూపాయలు నుండి 1000 రూపాయలు డిపాజిట్ చేయాలని. పోస్టల్ శాఖలో అయితే 200 రూపాయలు మాత్రమే నన్నారు. అలాగే ఎక్కడ తిరగాల్సిన పని లేకుండా ఖాతాదారులకు, లబ్ధిదారులకు పథకాలు అందుతా యన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపాల ఉద్యోగులు పుట్టు స్వామి, అల్లా బకాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 22, నవంబర్ 2024

ఉషశ్రీని విమర్శించే స్థాయి మీదా..

భూములను స్వాహా చేసింది మీరు కాదా
దమ్ము ధైర్యం ఉంటే గిరిజన తండాలలో ఉషశ్రీని అడ్డుకోండి
గోరంట్ల వైసిపి పార్టీ కార్యాలయంలో వైసీపీ నాయకుల సవాల్

విశాలాంధ్ర - గోరంట్ల : పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు భూదందాలతోనే పార్టీ అధిష్టానం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గోరంట్ల మండలంలోని ముగ్గురు వైఎస్ ఆర్సిపి నాయకులను సస్పెండ్ చేయడం జరిగిందని గురువారం గోరంట్ల పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు తెలిపారు. అయితే నిన్నటి దినం సస్పెన్షన్కు గురైన ముగ్గురు వ్యక్తులు పాటూరి శంకర్ రెడ్డి, నాగే నాయక్,బుల్లెట్ బాబు లు సమావేశం నిర్వహించి అనవసరంగా పార్టీని భ్రష్టు పట్టించే విధంగా విమర్శలు చేయడం బాధాకరమన్నారు. ఒకరు చెబితే జగన్మోహన్ రెడ్డి సస్పెండ్ చేస్తారా మీరు చేసిన అక్రమాలు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలను ఆయన దృష్టికి వెళ్లడంతోనే సస్పెన్షన్ చేశారని, మీరు ఏమి చేశారు మీకు తెలియదా తెలియకనే పార్టీ అధిష్టానం పంపిన జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ పై అనవసరంగా విమర్శలు చేస్తున్నారని, విమర్శలను స్థాయికి తగ్గట్టు చేయాలని స్థాయిని మరిచి అర్హత లేని వ్యక్తులు కూడా విమర్శించడం హాస్యాస్పదమన్నారు. అదేవిధంగా నాగే నాయక్ కూడా ఉషాశ్రీ చరణ్ ను రాష్ట్రం దాటిస్తాం జిల్లా దాటిస్తామని స్థాయా మీది ఏ పార్టీ నుండి వచ్చారు అని,దమ్ము ధైర్యం ఉంటే మీ తాండాలోకి వస్తాం మాజీ మంత్రి ఉషశ్రీ చరన్ నుఅడ్డుకోండి చూద్దాం అంటూ సవాల్ విసిరారు. అదేవిధంగా గంపల రమణారెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి మాల గుండ్ల శంకర్ నారాయణ పై సి బి సి ఐ డి ఎంక్వయిరీ చేయాలని పార్టీలోకి రాకముందు ఎన్ని ఆస్తులు ఉన్నాయి మాజీ మంత్రి గా ప్రస్తుతం ఎన్ని ఆస్తులు భవనాలు ఉన్నాయి అన్న దానిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని కాపాడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పైనే దేశద్రోహం కేసులు పెట్టింది మీరు కాదా అని అనవసరంగా తనను సస్పెండ్ చేయించలేదంటూ ప్రశ్నించారు. అలాగే పాటూరి శంకర్ రెడ్డితో పాటు తల్లి, సోదరునీ పేరున 20 ఎకరాల భూమితో పాటు ఒక చెరువును కూడా రికార్డులో ఎక్కించుకొని కబ్జా చేశారని ఆరోపించారు. జై జగన్ జోహార్ వైయస్ఆర్ అన్న నినాదం నుంచి మీరు అర్హత కోల్పోయారని తెలిపారు.మండలంలో జిల్లాలో ఎన్ని గిరిజన తండాలు ఉన్నాయో మీకు తెలుసా గిరిజనులకు మీరు ఏమి చేశారు ప్రస్తుత మీ అక్రమ ఆస్తులు ఎన్ని ఒక సారి గుర్తు చేసుకోవాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, మండల కన్వీనర్ వీర నారాయణ రెడ్డి,గంపల రమణారెడ్డి,పట్టణ కన్వీనర్ మేదర్ శంకర్,ఉప సర్పంచ్ రాజారెడ్డి,సింగల్ విండో అధ్య క్షులు రఘు రామీ రెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రొద్దీన్, సర్పంచ్ అంజి నేయులు,బాబా వలి, అరుణ్ కుమార్,వాసు నాయక్, ఎంపీటీసీ ఒబుల రెడ్డి,ఘనే నాయక్,మండల కో ఆప్షన్ అబ్దుల్ జబ్బార్,సత్య నారాయణ, పులేరు సురేష్ రెడ్డి,ఉపసర్పంచ్ శ్రీనివాసులు,మిల్టి బాషా,రాఘవేంద్ర రెడ్డి,నాగరాజు,జయ రెడ్డి,హేమ సుందర్ రెడ్డి,బాబు నాయక్,శంకర్ నాయక్,తో పాటు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచాలి

నూతన ఆవిష్కరణల్లో జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయికి వెళ్లాలి
జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం: విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచాలని, వారిలో శాస్త్రీయ విధానంలో ఆలోచన శక్తిని, నూతన ఆవిష్కరణలు చేసే సామర్థ్యాలను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని శారద నగర్లో ఉన్న జిల్లా సైన్స్ మ్యూజియంలో సమగ్ర శిక్ష విద్యాశాఖ ఆధ్వర్యంలో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం అటల్ టింకరింగ్ ల్యాబ్స్ను ఏర్పాటు చేయడం జరగగా,జిల్లాలో 21 ల్యాబ్లను మంజూరు చేయగా,అందులో 19 ల్యాబ్స్ ప్రస్తుతం పని చేయడం జరుగుతుండగా,వాటిలో 18 ప్రభుత్వ పాఠశాలల్లో, ఒక ప్రైవేట్ పాఠశాలలో ల్యాబ్స్ నడుస్తున్నాయన్నారు.నిబంధనల ప్రకారం ఆయా పాఠశాలల అటల్ టింకరింగ్ ల్యాబ్స్ నోడల్ అధికారులకు వర్క్ షాప్ నిర్వహించాలని, వారికి ప్రాథమిక శిక్షణ ఇవ్వాలని, శిక్షణ తీసుకున్న వారు వారి పాఠశాలలో మరొకరికి శిక్షణ ఇవ్వాలని, శిక్షణకు సంబంధించి షెడ్యూల్ సిద్ధం చేయాలని, నోడల్ టీచర్లతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో ల్యాబ్స్ కార్యకలాపాలను నిత్యం కొనసాగించాలని ఆదేశించారు.విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించి వారిలో సైన్స్ దృక్పథాన్ని ఏర్పాటు చేయాలని,వారికి సైన్స్ ల్యాబ్ని అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో డీఈవో ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపీసి నాగరాజు, సైన్స్ ఆఫీసర్ బాలమురళీకృష్ణ, డిపిఎం నాగరాజు, ఆయా కళాశాలల హెడ్ మాస్టర్లు, ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు గైకొనండి

విశాలాంధ్ర-ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి కేంద్రంలో సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు గైకొనాలని ఏపీఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి శివ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వైశాన్సులర్ కృష్ణయ్యకు వినతి పత్రాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ ఆ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్న ప్రేమ్ సాయి అనే విద్యార్థి పై తోటి విద్యార్థులు దాడి చేయడం వల్ల ఆ విద్యార్థి మృతి చెందడం బాధాకరమన్నారు. మృతి చెందిన విషయం తల్లిదండ్రులు కూడా సమాచారం ఇవ్వకపోవడం దారుణం అన్నారు. కనీసం కళాశాలలో ఏమి జరుగుతోంది అన్న విషయాన్ని కూడా కళాశాల యాజమాన్యం పట్టించుకోకపోవడం వల్లనే విద్యార్థి మృతి చెందడం జరిగిందని వారు ఆరోపించారు. కావున ఆ కళాశాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కళాశాలలో పోలీస్ టీంలను ఏర్పాటు చేసి డ్రగ్స్, ర్యాగింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై పర్యవేక్షణ జరపాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ఎక్స్గ్రేషియా చెల్లించాలని వారు తెలిపారు. సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్లో సమగ్ర విచారణ జరపాలన్నారు. ఆ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు మా పోరాటాలు ఆపమని తెలిపారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజనను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ధర్మవరం : ఇళ్లు లేని పేదలకు కొత్త ఇళ్ళను నిర్మించుకునేందుకు గొప్ప అవకాశం అని ఎన్డిఏ కార్యాలయ మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్.హ హరీష్ బాబు తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నియోజకవర్గంలో ఇళ్లు లేని పేదలు ఇంటి కోసం ఆయా గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ పథకంలో భాగంగా ఇంటి స్థలం ఉన్న వారు తమ పరిధిలోని సచివాలయాల్లో ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు ఫారంతో పాటు భార్యభర్తల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకుఖాతా, జాబ్ కార్డు, స్థలానికి సంబంధించి పోజిషన్ సర్టిఫికెట్, రెండు పాస్ ఫోటోలు, భార్యభర్తల గ్రూపు ఫోటో, కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలను సంబంధిత గ్రామ సచివాలయంలోని ఇంజనీర్ అసిస్టెంట్కు అందజేయాలన్నారు. కావున ఇల్లు లేని నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్లను మంజూరు చేయిస్తామని వారు స్పష్టం చేశారు.

లెప్రసీ వ్యాధి పైన విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని నంబర్ 3 పాఠశాలలో గురువారం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థు లకు లెప్రసీ పైన అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా డిప్యూటీ ద్వారా మెడికల్ అధికారి రామచంద్ర మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు మందమైనా మెరిసే జిడ్డుగల చర్మం, అరచేతులు అరికాళ్ళలో స్పర్శ లేకపోవడం కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చేతి వేళ్ళు కాలు వేళ్ళు వంకర తిరిగి అంగవైకల్యం రావడము ఇలాంటి లక్షణాలుంటే మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులను పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారి రామచంద్ర సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్ ఏఎన్ఎం స్వర్ణలత, ప్రధానోపాధ్యాయులు ఏ సుశీలభాయి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: పట్టణంలో ఈనెల 23, 24 తేదీల్లో జరిగే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 18 సంవత్సరాలు పూర్తయిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్తగా ఓటర్ నమోదు,సవరణ,తొలగింపు, ఓటర్ కార్డు రెండు చేర్పులు మార్పులు, ఒక నియోజకవర్గంలో వేరే పోలింగ్ కేంద్రం ఓటు మార్పు కొరకు దరఖాస్తు స్వీకరించబడు తుందన్నారు.పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవెల్ అధికారులు ఉదయం 10 గంటల నుండి సాయంకాలం 5గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు.

దాతలకు ఆదాయపు పన్ను మినహాయింపు

విశాలాంధ్ర - నార్పల : మండల పరిధిలోని గూగుడు గ్రామంలో వెలిసిన శ్రీ కుళ్లాయి స్వామికి విరాళాలు ఇచ్చే దాతలకు ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుందని ఆలయ కార్య నిర్వహణ అధికారిణి శోభ తెలిపారు.గూగూడులో స్వామికి దాతలు వస్తురూ పమైన, డబ్బు రూపంలో విరాళాలు ఇస్తే తమ కార్యాలయంలో అందుకు సంబంధించిన రశీదు ఇస్తామ న్నారు. జిల్లాలో ఇంతవరకు ఏ దేవస్థానమునకు ఇలాంటి సౌకర్యం లేదు. ఈ అవకాశం కేవలం ప్రభుత్వం గూగుడు కుళ్లాయి స్వామి దేవాలయంలో ఇప్పుడు అవకాశం కల్పించిందన్నారు. విరాళాలు ఇచ్చే దాత లు తమ కార్యాలయంలో సంప్రదించి రసీదు పొందాలని ఆలయ కార్య నిర్వాణ అధికారి శోభ కోరారు.

వికలాంగుల ఆవిర్భావ దినోత్సవమును ఘనంగా నిర్వహిద్దాం

విశాలాంధ్ర - కూడేరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నవంబర్ 26-2007వ సంవత్సరంలో కృష్ణమాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి విహెచ్పిఎస్ కమిటీని స్థాపించి వికలాంగులలో చైతన్యం ఆత్మస్థైర్యం నింపుతూ వికలాంగులు ఆత్మగౌరవంతో బ్రతకాలని, వికలాంగులు భవిష్యత్తులో ముందుకెళ్లాలనే కాన్సెప్ట్తో వికలాంగుల సమస్యల్లో భాగ ఈనెల 26న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో అన్ని మండలాలలో జరిగే వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగ జరుపుకుందామని, వికలాంగుల అందరూ పాల్గొనాలని వికలాంగుల హక్కుల పోరాట సమతి రాష్ట కార్యదర్శి ఓ.పెద్దన్న పిలుపునిచ్చారు.

సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్

విశాలాంధ్ర - అనంతపురం : ప్రభుత్వ మెడికల్ కళాశాల 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఏప్రిల్ నెలలో నిర్వహించబోతున్నట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. ఈ సందర్భంగా అనంత పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు, సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కమిటీ సభ్యులతో కలిసి సమావేశమై అభిప్రాయ సేకరణ జరిపి అందరి అభిప్రాయం మేరకు ఏప్రిల్ 2వ వారంలో సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ నిర్వహించదలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 2000 సంవత్సరం నుంచి 2019 వ సంవత్సరం వరకు ఎంబిబిఎస్ విద్యను పూర్తి చేసుకున్న 20 సంవత్సరాల వైద్య విద్యార్థులు తప్పనిసరిగా పూర్వ విద్యార్థుల సంఘంలో సభ్యత్వం తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సభ్యత్వ రుసుముగా 5000 రూపాయలను కనీస రుసుముగా సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయించారు.మూడు రోజుల పాటు నిర్వహించనున్న సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కు ముఖ్య అతిథులుగా భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి, కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా ని, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ సయ్యద్ అబ్దుల్ నజీర్ ని, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుని, స్పోర్ట్స్ దేకు అతిథులుగా ప్రపంచ స్టార్ షట్లర్ పీవీ సింధు ను, మాజీ క్రికెట్ టీం కెప్టెన్ రాహుల్ ద్రావిడ్, ప్రపంచ ప్రఖ్యాత టెన్నిస్ క్రీడాకారుడు రాఫెల్ నాదల్ ను పిలవనున్నామని తెలిపారు.

తాడిపత్రి నుంచి ముంబైకి "బనానా రైల్"

బనానా రైల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి
జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర - అనంతపురం : ఈనెల 22వ తేదీన జిల్లాలోని తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి ముంబైకి "బనానా రైల్" వెళ్లడం జరుగుతుందని, బనానా రైల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ లో గురువారం ఈనెల 22వ తేదీన తాడిపత్రి నుంచి ముంబైకి వెళ్లనున్న బనానా రైల్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తాడిపత్రి రైల్వే స్టేషన్ నుంచి ఈనెల 22వ తేదీన శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు 34 వ్యాగన్లతో 680 మెట్రిక్ టన్నుల అరటి ఉత్పత్తులతో బనానా రైల్ దేశంలోని ముంబైకి వెళుతుందన్నారు. ముంబై నుంచి షిప్ ద్వారా ఇరాక్ దేశానికి అరటి ఉత్పత్తులు వెళ్లడం జరుగుతుందన్నారు. తాడిపత్రి రైల్వే స్టేషన్ లో బనానా రైల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విజయవాడ నుంచి వర్చువల్ గా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తదితరులు పాల్గొని ప్రారంభించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, హార్టికల్చర్ డైరెక్టర్ కూడా వర్చువల్ లో విధానంలో పాల్గొంటారని, స్థానికంగా ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, రైల్వే డిసిఎం, తదితరులు హాజరు కావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఎలాంటి లోటుపాట్లు లేని విధంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. రైల్వే స్టేషన్ లో విఐపి లాంజ్ లో అన్ని సౌకర్యాలు సిద్ధం చేసి పెట్టుకోవాలని, పోలీసులు సెక్యూరిటీ ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలన్నారు. ప్రోటోకాల్ ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలని, కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీరు అందించాలని, రైల్వే స్టేషన్లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. స్టేషన్లో డిజిటల్ స్క్రీన్స్, టీవీల ఏర్పాటు, రైల్ నెట్వర్క్ కనెక్షన్, లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు అత్యంత ముఖ్యమైనదన్నారు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలను శానిటైజేషన్ చేయించాలని, ఇందుకోసం మున్సిపల్ సిబ్బందిని నియమించాలన్నారు. ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డీఓ కేశవనాయుడు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, డిఎంహెచ్ఓ ఈబి.దేవి, ఎస్ఐసి డిఐఓ రవిశంకర్, తాడిపత్రి రైల్వే స్టేషన్ మేనేజర్ అనిల్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ హనూప్ కుమార్, తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, తహసిల్దార్ రజాక్ వలి పాల్గొన్నారు.

మోయలేని పుస్తకాలు బరువైన చదువులు

విశాలాంధ్ర-కణేకల్లు: ఎక్కడ చూసినా ఏ పట్టణంలో చూసిన ఏ పల్లెటూర్లో చూసిన చిన్నపిల్లల చదువుతున్న దానికన్నా వారు మోసే పుస్తకాల బరువు ఎక్కువగా ఉంటుంది. ఈ పుస్తకాల వల్ల వారి బాధ ఎవరికి తెలుస్తుంది. వారి బాధలు ఎవరి వింటారు,ఎందుకంటే మా పిల్లలు బాగా చదవాలని చదువుల్లో ఫస్ట్ రావాలని అన్నిటిలోనూ ఫస్ట్ ర్యాంకు రావాలని వారు చదువుతున్న స్కూల్లోను వారి ఇంటిలో ఉన్న తల్లిదండ్రులు కూడా ఇబ్బంది కలిగిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మరి పిల్లలకు దారుణంగా పిల్లలను చదువుతూ చిత్రహింసలు చేస్తున్నారు. అదికాక ఆ చిన్న పిల్లలకు వారు చదువుతున్న ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు వారి కన్నా వారు చదువుకున్న వారు మోస్తున్న ఆ పుస్తకాల బ్యాగులే ఎంతో బరువుగా ఉంటాయి. పెద్దలు మోయవలసిన బాధ్యతల కన్నా వీరు మోసే పుస్తకాల బరువులు మోయలేని బరువులు ఇంకా ఎక్కువ,ఆ పిల్లలకు ఆటలు ఇంకా ఎక్కడ ఆ చిన్నారుల మానసిక ప్రశాంతత శారీరక దృఢత్వం లేక కొట్టుమిట్టాడుతుంటారు,ఇవేమీ పట్టినట్లు పిల్లల తల్లిదండ్రులు కూడా అందరూ ఆ కార్మెంట్స్ వారినే సపోర్ట్ చేస్తున్నారు. ఇవన్నీ చూస్తున్న అధికారులు మాత్రం చూస్తూ చూడనట్టుగా పోతున్నారు, ఈ పిల్లలు బాధ ఎవరికి కావాలి పెద్దలు మాత్రం ఈ చిన్న పిల్లల గురించి నేటి బాలులే రేపటి పౌరులని పెద్ద ప్రసంగాలు ఇస్తుంటారు, కానీ చిన్నపిల్లల చిల్డ్రన్స్ డే రోజున మైక్ లో చేతులు పట్టుకుని మరీ చెబుతారు, కానీ ఆ పసిపిల్లల బాధ మాత్రం ఎవరికీ అర్థం కాదు, మోయ లేని ఆ బుక్కుల బరువులు తలకు ఎక్కలేని చదువులు కొద్దిసేపైనా ఆటలాడుదాం అని వెళితే ఇంట్లో ఉన్న వారి బెదిరింపులు,చదువులు పేరుతో దాదాపు పది గంటలసేపు ఆ పిల్లను స్కూల్ నందు చదువుల పేరిట పిల్లలను ఆ గదిలో బంధిస్తున్నారు. ఇలాగే కొన సాగితే పిల్లల మానసిక పరిస్థితి ఏమవుతుందో కూడా చెప్పలేము. ఆ బుక్స్ బ్యాగుల బరువులు మోయడం వల్ల వారికి నడుము వంగిపోతుండడం కూడా చాలామంది గమనిస్తుంటాం.ఇంకా పిల్లల్లో ఎదిగే శక్తి నీరసం వస్తుంది శక్తి ఇంకా ఎక్కడ ఉంటుంది, ఇకనైనా ప్రభుత్వ అధికారులు ఈ పిల్లలకు ఈ చదువు బరువు తగ్గించి వారిని ఆటలు వైపు నడిపించి పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని అందరూ కోరుతున్నారు.

మరుగుదొడ్ల వినియోగంపై చైతన్యం

విశాలాంధ్ర-రాప్తాడు : వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్ల వినియోగం పై ప్రజల్లో చైతన్యం కల్పించాలని ఎంపీడీఓ బుల్లే.విజయలక్ష్మి సూచించారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా గురువారం రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో ఈఓఆర్డీ ఆనంద్ ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరుచుకోవాలన్నారు. డీఆర్డీఏ ద్వారా మహిళలు, ప్రజలను భాగస్వామ్యం చేసి మరుగుదొడ్ల వినియోగం పెంచాలన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ సామర్థ్యం పెంచడం ద్వారా గ్రామస్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామ పంచాయతీలు నిరంతరం పారిశుధ్య నిర్వహణ వ్యవస్థను మెరుగుపరుచుటలో పారిశుధ్య కార్మికులను ప్రోత్సహించాలన్నారు.సమాజ హితం కోరే వ్యక్తులుగా సమాజంలోఆత్మగౌరవ వ్యక్తులు శానిటరీ సిబ్బంది అన్నారు.

పలు గ్రామాలలో పర్యటించిన జేడీ

విశాలాంధ్ర - కూడేరు : మండల పరిధిలోని ఉదిరిపికొండ తండా గ్రామం నందు,పశుసంవర్ధక జెడి జి,వెంకటస్వామి, వి ఎల్ వో రంగా రెడ్డి మంగళవారం కూడేరు మండలంలోని పలు గ్రామాలను పర్యటించారు. రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసినటువంటి మినీ గోకులం షెడ్లను, పశువుల షెడ్ల నిర్మాణాన్ని,అలాగే చాప్ కట్టర్ మిషన్లను,పశువులు గడ్డి కోత మిషన్లను పరిశీలించారు. అలాగే మినీ గోకులం షెడ్లు, గడ్డి చాప్ కట్టర్ల నాణ్యతను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక జెడి జి.వెంకటస్వామి, వి ఎల్ వో రంగారెడ్డి, ఎంపీడీవో కుళాయి స్వామి,కూడేరు పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు, చోళసముద్రం పశు వైద్య అధికారిని శ్వేత, ఏపీవో తులసి ప్రసాద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమా ప్రీమియం చెల్లించండి

విశాలాంధ్ర - శింగనమల : ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ఆంధ్ర ప్రదేశ్,భారత ప్రభుత్వాలు సంయుక్తముగా అమలు చేస్తున్న తుఫానులు, కరువు, ఆకాల వర్గాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడం. వాతావరణ అంశాల ఆధారముగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించడం ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయములో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులం దరూ ఈ బీమా పథకములో చేరడానికి అర్హులన్నారు.వాస్తవ ప్రీమియంలో రైతు చెల్లించగా మిగిలిన మొత్తాన్ని బీమా కంపెనీలకు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు నేరుగా చెల్లిస్తాయన్నారు. ఎకరానికి వేరుశనగ పంటకు 480, జొన్న పంటకు 315, మొక్కజొన్న పంటకు 525,పప్పు శనగ పంటకు 450 రూపాయలు ప్రీమియం చెల్లించాలన్నారు.బ్యాంకుల ద్వారా పంట ఋణం తీసుకున్న రైతులుఎంపిక చేసిన పంటలకు పంట ఋణం పొందిన సందర్భంలో సంబంధిత బ్యాంకు వారు ప్రీమియం వసూలు చేసి బీమా కంపెనీకి నేరుగా చెల్లిస్తారని, బీమా మంజూరైన సందర్భములో సంధిత బ్యాంకు రుణ ఖాతాకు బ్యాంకు ద్వారా పరిహారం చెల్లించబడుతుందని,పంట ఋణం తీసుకోని రైతులు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ లో సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్, పోస్ట్ ఆఫీసుల ద్వారా వారి యొక్క ఆధార్, భూమి/కౌలు కార్డు, పంట వేసిన ధ్రువ పత్రాన్ని, బ్యాంకు వివరాలకు సంబంధించిన పత్రాలను సమర్పించి ఆన్లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి తక్షణ రసీదు పొందవచ్చన్నారు. ఋణం తీసుకొని రైతులు సూచించిన సేవింగ్స్ బ్యాంకు ఖాతాకు పరిహారం ఆన్లైన్ ద్వారా జమ చేయడం జరుగుతుందని, బీమా పరిహారం లెక్కించే విధానం దిగుబడి ఆధారిత పంటల విషయంలో, పంటకోత ప్రయోగాల ద్వారా లెక్కించిన వాస్తవ దిగుబడిని, గత ఏడు సంవత్సరాల దిగుబడి ఆధారంగా లెక్కించిన హామీ దిగుబడితో పోల్చి, వాస్తవ దిగుబడి తగ్గినపుడు సంబంధిత బీమా యూనిట్ కు నష్ట శాతం వర్తింపచేయబడుతుందని, వాతావరణ ఆధారిత పంటల విషయంలో వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి వేగం, సాపేక్ష అర్హత వంటి వాతావరణ అంశాల ఆధారంగా పంట నష్టాన్ని అంచనా వేసి, ఆయా మండలాల పరిధిలో బీమా పరిహారం లెక్కించి చెల్లించడం జరుగుతుందని తెలిపారు. పంటల భీమాకు ప్రీమియం చెల్లించడానికి డిసెంబర్15వ తేదీ చివరి గడు అన్నారు.

ప్రపంచ ప్రిమెచ్యూరిటీ దినోత్సవం

విశాలాంధ్ర-అనంతపురం: ప్రపంచ ప్రీమెచ్యూరిటీ వారం సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి పాల్గొన్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెలలు నిండా కుండా పుట్టిన పిల్లలకు ఎలాంటి జాగ్రతలు తీసుకోవాలి అని వివరించారు. పుష్పగిరి కంటి ఆసుపత్రి కి సంబంధించి సూర్యప్రకాష్ సీఈఓ ,ఒపీతోమెట్రిస్ట్ హెడ్ బాలకృష్ణ ప్రేమెటురిటి ఉన్న పిల్లల్లో ఎలాంటి కంటి పరీక్షలు చేయించు కోవాలి అని వివరించారు. అనంతరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి త్వరిత చికిత్స కేంద్రము నందు రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా కార్యక్రమ జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుత్రి కడప వారి సహకారంతో బరువు తక్కువగా పుట్టిన, నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, మరియు గుండె లోపం, రక్తహీనత ఇతర వ్యాధులతో బాధపడుతున్న పిల్లలను సమీకరించి వారికి కంటి రెటీనా పరీక్షలను 'రెడ్ కామ్' అనే పరికరంతో స్క్రీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 21 మంది పిల్లలను పరీక్షించగా ,అందులో 10 మంది పిల్లలకు సమస్య ఉన్నట్టు గుర్తించారు. వీరిని మరల రెండు వారాల తర్వాత పరీక్షించి రెటీనా మెచ్యూరిటీ పొందకపోతే వీరికి ఉచితంగా చికిత్స చేయించబడును. ఈ కార్యక్రమం డాక్టర్ మానస , డాక్టర్ దివ్య ,చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డా. శ్రీవిద్య, కంటి పరీక్షా నిపుణురాలు జ్ఞాన ప్రసన్న, మేనేజర్ రజిత, స్టాఫ్ నర్సు మౌనిక , సోషల్ వర్కర్ రాజేశ్వరి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

డిసెంబర్ 15 చివరి తేదీ

విశాలాంధ్ర - యాడికి : ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ఆంధ్ర ప్రదేశ్,భారత ప్రభుత్వాలు సంయుక్తముగా అమలు చేస్తున్న తుఫానులు,కరువు,ఆకాల వర్గాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడం. వాతావరణ అంశాల ఆధారముగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించడం. ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయములో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులందరూ ఈ బీమా పథకములో చేరడానికి అర్హులన్నారు. వాస్తవ ప్రీమియంలో రైతు చెల్లించగా మిగిలిన మొత్తాన్ని బీమా కంపెనీలకు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు నేరుగా చెల్లిస్తాయన్నారు. ఎకరానికి వేరుశనగ పంటకు 480, జొన్న పంటకు 315,మొక్కజొన్న పంటకు 525 ,పప్పు శనగ పంటకు 450 రూపాయలు ప్రీమియం చెల్లించాలన్నారు. బ్యాంకుల ద్వారా పంట ఋణం తీసుకున్న రైతులు ఎంపిక చేసిన పంటలకు పంట ఋణం పొందిన సందర్భంలో సంబంధిత బ్యాంకు వారు ప్రీమియం వసూలు చేసి బీమా కంపెనీకి నేరుగా చెల్లిస్తారని,బీమామంజూరైన సందర్భములో సంబంధిత బ్యాంకు రుణఖాతాకు బ్యాంకు ద్వారా పరిహారం చెల్లించబడుతుందని,పంట ఋణం తీసుకోని రైతులుసమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్లో సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్, పోస్ట్ ఆఫీసుల ద్వారా వారి యొక్క ఆధార్, భూమి/కౌలు కార్డు, పంట వేసిన ధ్రువ పత్రాన్ని, బ్యాంకు వివరాలకు సంబంధించిన పత్రాలను సమర్పించి ఆన్లైన్ ద్వారాప్రీమియం చెల్లించి తక్షణ రసీదు పొందవచ్చన్నారు. ఋణం తీసుకొని రైతులు సూచించిన సేవింగ్స్ బ్యాంకు ఖాతాకు పరిహారం ఆన్లైన్ ద్వారా జమ చేయడంజరుగుతుందని,బీమా పరిహారం లెక్కించే విధానం దిగుబడి ఆధారిత పంటల విషయంలో,పంటకోత ప్రయోగాల ద్వారా లెక్కించిన వాస్తవ దిగుబడిని, గత ఏడు సంవత్సరాల దిగుబడి ఆధారంగా లెక్కించిన హామీ దిగుబడితో పోల్చి, వాస్తవ దిగుబడి తగ్గినపుడు సంబంధిత బీమా యూనిట్కు నష్ట శాతం వర్తింపచేయబడుతుందని,వాతావరణ ఆధారిత పంటల విషయంలో వర్షపాతం,ఉష్ణోగ్రత, గాలి వేగం, సాపేక్ష అర్హత వంటి వాతావరణ అంశాల ఆధారంగా పంట నష్టాన్ని అంచనా వేసి, ఆయా మండలాల పరిధిలో బీమా పరిహారం లెక్కించి చెల్లించడం జరుగుతుందని తెలిపారు. పంటల భీమాకు ప్రీమియం చెల్లించడానికి డిసెంబర్15వ తేదీ చివరి గడువు అన్నారు.

ఘనంగా సర్మస్ హుస్సేనీ ఉరుసు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని దర్గాహొన్నూరు సర్మస్ హుస్సేనీ స్వాముల ఉరుసు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం నుంచి అనేక ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారికి చాదర్, పూలమాలలు, చక్కెర సమర్పించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పిల్లలకు దర్గా ఆవరణలో చక్కెర తూకాలతో మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసివచ్చి దర్గా ఆవరణలో కందూరిలు నిర్వహించుకున్నారు. స్థానిక మాజీ సర్పంచ్ కేశప్ప, టిడిపి నాయకులు బంధుమిత్రులతో చక్కెర చదివింపులు ప్రత్యేక పూజలు చేశారు. రాయదుర్గం శాసనసభ్యులు తనయుడు కాల్వ భరత్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు .కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. భక్తజనం తరలిరావడంతో దర్గాహొన్నూరు కిక్కిరిసింది. ఎస్ఐ నబి రసూల్ ఆధ్వర్యంలో పోలిసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. నేడు శుక్రవారం ఉదయం తెల్లవారుజామున సర్మస్ హుస్సేనీ షంషేర్ నిర్వహించబతున్నట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు.